## క్లుప్తంగా

### రక్తదాన శిబిరం



**కావలి:** బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్స వాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రైల్వే రోడ్డులోని ఆ బ్యాంకు ప్రధాన శాఖ ఆవరణలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షుడు చెన్నంశెట్టి దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 40 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ తిరుమల ప్రసాద్, రోటరీ క్లబ్ కార్యదర్శి పీ మోహన్ రెడ్డి, సభ్యులు వెంకటసుబ్బయ్య, గోపికృష్ణ, నల్లూరి రవికుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు హరి నారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



**అనుమసముద్రంపేట :** ఏఎస్‌పేట మండలం అనుమసముద్రంలో శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. కొండమీదకొండూరుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ గోసల రాఘవరెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ వైద్యశిబిరంలో కంటి పరీక్షలు చేయడంతో పాటు శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా చేస్తున్నట్లు శంకర నేత్రాలయ వైద్యులు శంకర్ తెలిపారు. శంకర నేత్రాలయకు చెందిన ప్రత్యేక వాహనాల్లో బుధవారం నుంచి రోజుకు 40 మందికి కంటి ఆపరేషన్లు చేస్తున్నామని వివరించారు. కాగా తొలిరోజు కంటి ఆపరేషన్లు చేసుకున్న వారికి గురువారం ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేశారు. అనంతరం ఎటువంటి ఇన్‌ఫెక్షన్లు రాకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, జాగ్రత్తలపై గురువారం అవగాహన కల్పించారు.

### పాఠ్యపుస్తకాల సరఫరా

**ఉదయగిరి:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను ఎండీయూ వాహనాల ద్వారా గురువారం సరఫరా చేసినట్లు ఎంఈఓ మస్తాన్‌వలి తెలిపారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో విద్యార్థుల రోల్ ప్రకారం మండలంలోని పాఠశాలలకు 10,094 పాఠ్యపుస్తకాలు సరఫరా చేసిందని వివరించారు. పాఠశాలలకు పుస్తకాలు తక్కువగా వస్తే ఎంఈఓ కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు.

### 974 బేళ్ల కొనుగోలు

**ఆత్మకూరురూరల్(మర్రిపాడు):** డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో గురువారం 974 పొగాకు బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. గుండెమడకల క్లస్టర్‌కు చెందిన రైతులు 982 బేళ్లను వేలానికి తీసుకురాగా, 8 బేళ్లను తిరస్కరించినట్లు చెప్పారు. వేలంలో కిలో పొగాకుకు అత్యధికంగా రూ. 245, అత్యల్పంగా రూ.150, సగటున రూ. 236.81 చొప్పున ధర లభించిందని తెలిపారు.

### నేటి నుంచి గంగమ్మ తిరునాళ్ల

**ఆత్మకూరురూరల్(మర్రిపాడు):** మర్రిపాడు మండలం డీసీపల్లిలో కొలువైన గంగాభవాని మాత వార్షిక తిరునాళ్లను శుక్రవారం నుంచి మూడ్రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. తొలిరోజు ఉదయం గణపతి పూజ, సాయంత్రం కుంకుమార్చన, రాత్రి పందరి భజన, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం గంగమ్మకు ప్రత్యేక పూజలు, సాయంత్రం విశేష పుష్పాలంకరణ, రాత్రి అన్నదానం, గంగమ్మ గ్రామోత్సవం, వీరతాళ్లు, కోలాట ప్రదర్శన, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. 23న విశేష పూజలు, పొంగళ్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### ఓటర్ల జాబితాలను పక్కాగా రూపొందించాలి

**ఉదయగిరి:** ఓటర్ల జాబితాలను పక్కాగా రూపొందించాలని డ్వామా పీడీ, ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్రావు బీఎల్వోలకు సూచించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాల రీవెరిఫికేషన్‌పై రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలను పక్కాగా రూపొందించేందుకు ఈ నెల 21 నుంచి బీఎల్వోలతో ఇంటింటి సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఇంటింటి సర్వేకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. తహసీల్దార్ జగదీష్‌బాబు, టీడీపీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు బయ్యన్న, అక్కి భాస్కర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వెంకటయ్య,బాలయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా కృష్ణమోహన్

**కావలి:** మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా గూడల కృష్ణమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కిరణ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కృష్ణమోహన్‌ను అభినందించారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరురూరల్: గిరిజనకాలనీలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరురూరల్:** గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బండారుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. వర్షంలోనే గడపకు గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలపై ఆరాతీశారు. గిరిజన కాలనీలో మహిళలు పారిశుధ్య సమస్యను విన్నవించగా, వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్‌ను ఆదేశించారు. అలాగే ఓ దివ్యాంగ మహిళ వికలత్వ సర్టిఫికెట్ మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. మరో దివ్యాంగ వృద్ధురాలు మంచానికి పరిమితమై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఫోన్‌లో డీఎంహెచ్‌ఓ పెంచలయ్యతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్సీకాలనీలో ఇళ్ల కృష్ణవేణి పింఛన్ అందడం లేదని ఎమ్మెల్యేకు మొరపెట్టుకోగా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. తన సొంత నిధులు రూ.9 వేలు సాయంగా ఆమెకు అందజేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని గ్రామస్తులు కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తొలుత ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కోనేపల్లి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, స్థానిక నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆదిశేఖర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీనారాయణ, కటారి పెంచలయ్య, బట్టా శ్రీకాంత్, చిట్టేపల్లి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**చేజర్ల:** అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. చిత్తలూరు గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను వారం రోజుల్లో గుర్తించి సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులందరికీ ధ్రువీకరణపత్రాలు అందజేయాలని కోరారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం



జోరువానలోనే కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**అల్లూరు:** రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సింగపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. జోరు వానలోనే గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి మేలు చేయడమే లక్ష్యంగా గడప గడపకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నారని తెలిపారు. అందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సిఫార్సుల మేరకు సంక్షేమ పథకాలను అందజేసేవారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీతో పాటు ఇతర పార్టీల వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం కుల,మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, కమిషనర్ ఫణికుమార్, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, షేక్ ఉస్మాన్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చెంతాటి కురుణాకర్, సుధీర్‌రెడ్డి, నిమ్మల భాస్కర్, మనోహర్, సుధ, శ్రీను, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



జోరువానలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

• ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

**కలిగిరి:** కుల, మత, రాజకీయాలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గంగిరెడ్డిపాళెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. జోరు వానలోనే గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అంకినపల్లి మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ పోలు చంద్రశేఖర్‌రెడ్డి, మెట్టుకూరు భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఓబుల్‌రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, కందుల విల్సన్, అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

**సంగం:** మండలంలోని కోలగట్లకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చేవూరు శ్రీనివాసులరెడ్డిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల చిన్నపాటి ప్రమాదానికి గురైన శ్రీనివాసుల రెడ్డి నెల్లూరులోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి శ్రీనివాసులరెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, నాయకులు కంటాబత్తిన రఘునాథ రెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



# పంచాయతీలుగానే కొనసాగించండి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ కే రాధామాధవిలత

**అల్లూరు:** అల్లూరు నగర పంచాయతీ నుంచి నార్త్‌మోపూరు, సింగపేట, అల్లూరును తొలగించి పంచాయతీలుగానే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో తమ అభిప్రాయాలను వెల్లడించారు. అల్లూరు, నార్త్‌మోపూరు, సింగపేటలో డీఎల్‌పీఓ కే రాధామాధవీలత ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. అల్లూరు నగర పంచాయతీ నుంచి తొలగించి పంచాయతీలుగా మార్పు చేయడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు నీలం సాయికుమార్ మాట్లాడుతూ అల్లూరు, నార్త్‌మోపూరు, సింగపేట పంచాయతీల పరిధిలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నగర పంచాయతీగా మార్చడంతో ఎస్సీ, ఎస్టీల జీవనోపాధికి ఉపాధి పనులు లేకుండా పోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏడాదికి రెండు దఫాలుగా ఇంటి పన్నులు చెల్లించలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సీఎం వైఎస్ జగన్‌తో చర్చించారన్నారు. ఈ మేరకు తిరిగి పంచాయతీలుగా కొనసాగించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంపై ఎమ్మెల్యేకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, ఎంపీడీఓ శ్రీదేవి, ఈఓఆర్డీ వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శులు వరప్రసాద్, సుజాత, పెనుగొండయ్య, హరి, నాయకులు ఉస్మాన్, నిమ్మల భాస్కర్, మనోహర్, బత్తల సుధ, రసూల్, పోలయ్య, పరిశినేటి రాజేష్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో 50 టీడీపీ కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**చేజర్ల:** చిత్తలూరుకు చెందిన టీడీపీ మండల నాయకుడు తెల్లపాటి వెంకటకృష్ణయ్యనాయుడు తన అనుచరులైన 50 కుటుంబాల వారితో కలిసి గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను చూసి టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు. నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బూదళ్ల వీరరాఘవ రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సిద్దుల నాయుడు, రామచంద్రయ్య, వై శ్రీనివాసులునాయుడు, పెంచలనరసయ్య, చక్రపాణి, రఫీ,సర్పంచ్‌లు సుందరరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరు చెరువు చేపలపై పేదలకు హక్కు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

**అల్లూరు:** అల్లూరు చెరువులోని చేపలపై మత్స్యకార సొసైటీలో సభ్యులుగా ఉన్న ఎస్టీ, ఎస్సీ, బీసీలకే హక్కు కల్పిస్తున్నామని, ఇకపై చెరువులోని చేపలు పట్టుకుని జీవనోపాధి పొందవచ్చని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సింగపేటలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో కొందరు గిరిజన కాలనీలకు నగదు అందజేస్తామని మభ్యపెట్టి చెరువులోని చేపలు పట్టుకుని కాలం గడుపుతూ వచ్చారన్నారు. గిరిజనులు సమస్యను తన దృష్టికి పలుమార్లు తీసుకుని రావడంతో వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో గిరిజనులను మభ్యపెట్టిన వారిని హెచ్చరించి నగదు అందజేశామని తెలిపారు. ఇకపై అల్లూరు చెరువు సొసైటీలోని పేదలు చేపలు పట్టుకుని జీవనం సాగించవచ్చన్నారు. ఎంపీపీ శశిరేఖ, ఎస్టీ నాయకలు దాసరి పోలయ్య, నాయకులు దండా కృష్ణారెడ్డి, సాయికుమార్, బీద రమేష్, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**కావలి:** మైనార్టీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌బాషా పేర్కొన్నారు. సంఘ రాష్ట్రాధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌బాషా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి గురువారం పాలాభిషేకం చేశారు. సంక్షేమ పథకాలతో దూదేకులను ఆదుకోవడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గ అధ్యక్షుడిగా షేక్ రఫీని నియమించామని తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రఫీని జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ మహమ్మద్ మునీర్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

**సీఎంకు కృతజ్ఞతలు**

సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో నూర్‌బాషా దూదేకులకు సంక్షేమ పథకాలు అందాయని కావలి నియోజకవర్గ దూదేకుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు షేక్ రఫీ పేర్కొన్నారు. కావలిలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. షాదీతోఫాను రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచడంపై సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడుఎస్కే మస్తాన్‌బాషా, నాయకులు ఎస్కే మౌలాలి, ఎస్కే ఖాదర్ బీ, ఎస్కే షాహీన, ఎస్కే మైమున్నీసా, సామియా, బేబీజాన్ పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా సీఎం వైఎస్ జగన్ పాలన

• జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



వింజమూరులో ప్రసంగిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



అనంతసాగరం మండలం దేవరాయపల్లిలో..

**ఉదయగిరి(వింజమూరు):** రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. వింజమూరు బిట్-2 సచివాలయంలో సర్పంచ్ సృజన అధ్యక్షతన గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న చుక్కభూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. 20 ఏళ్లకు ముందు ఇచ్చిన డీ ఫారం పట్టా భూములపై లబ్ధిదారులకు హక్కులు కల్పించనున్నారని తెలిపారు. ఇనాం భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ ఆనంగి రమణయ్య, ఎంపీటీసీలు పల్లాల కొండారెడ్డి, వనిపెంట హైమావతి, వంశీ, ఉపసర్పంచ్ మిడదాల విజయలక్ష్మి, నేతలు రేవునూరు శ్రీనివాసరెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, వీ సుబ్బారెడ్డి, తాటిచెట్ల కాలేషా, తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపీడీఓ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**892 సర్టిఫికెట్లు పంపిణీ**

**సంగం:** మండలంలోని మర్రిపాడు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ అశోక్, ఎంపీడీఓ గోపి చేతుల మీదుగా 892 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. జేసీఎస్ కోఆర్డినేటర్ ముడి మల్లికార్జునరెడ్డి, ఏఓ శ్రీహరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆత్మకూరు:** మున్సిపల్ పరిధిలోని 15, 16, 18 వార్డుల సచివాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమిషనర్ బీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ కలెక్టర్ జీ విద్యాధరి, ఆర్డీఓ సాధు కరుణకుమారి ముఖ్యఅతిథులుగా హాజరై 637 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ముజీబ్, ముతీవర్, కౌన్సిలర్ గంధళ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

**అనుమసముద్రంపేట:** మండలంలోని కొండమీదకొండూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ గోసల సరస్వతమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, కుప్పురుపాడు నాయకులు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

**ఆత్మకూరురూరల్:** మహిమలూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 2138 ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, వైస్‌ఎంపీపీ ఉద్దాల పెంచలరావు, సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరురూరల్(మర్రిపాడు):** మర్రిపాడు మండలం డీసీపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ రేవూరు సుప్రజ గోపాల్‌రెడ్డితో కలిసి తహసీల్దార్ ఆనందరావు 800కు పైగా ధ్రువీకరణపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, ఉపాధి ఏపీఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి అవినాష్, వీఆర్వో గౌస్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టెం శ్రీనివాసులు, రేవూరు గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కొండాపురం:** ఇస్కదామెర్ల సచివాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ బ్రహ్మయ్య, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జిలానీ, ఎంఈఓ ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

**ఉదయగిరి:** కొండాయపాళెం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ మోది రామాంజనేయులు మాట్లాడారు. గతంలో సర్టిఫికెట్ల కోసం మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తీసుకొచ్చారన్నారు. అనంతరం ప్రజలకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ వరలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావు, నాయకులు గానుగపెంట ఓబుల్‌రెడ్డి, గానుగపెంట శ్రీనివాసులురెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**వరికుంటపాడు:** మండలంలోని విరువూరు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, వైస్‌ఎంపీపీ దేవసబోయిన మధు పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, డీటీ ఎన్ మల్లికార్జున, వర్క్ఇన్‌స్పెక్టర్ నాయబ్, కార్యదర్శి ఇంతియాజ్, విరువూరు ఉపసర్పంచ్ పీ భాస్కరరెడ్డి, ఎన్ కొండాయపాళెం సర్పంచ్ రమణమ్మ, నాయకులు మానం మస్తానయ్య, మూలే వీరారెడ్డి, జీ పుల్లయ్య, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**క్రాకుటూరులో 851 సర్టిఫికెట్ల పంపిణీ**

**కలిగిరి:** మండలంలోని క్రాకుటూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ కళాధర్‌రావు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 851 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ దేవిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, సర్పంచ్‌లు గోగుల మంజుల, నోటి మల్లికార్జున్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**చేజర్ల:** మండలంలోని పెరుమాళ్లపాడు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ ఎస్కే కరిముల్లా పాల్గొన్నారు. వివిధ సేవలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ శశిధర్, పుట్టుపల్లి సర్పంచ్ పురుషోత్తం, నాయకులు శేఖరయ్య, జయంతుల్‌నాయుడు, జయరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

•అనంతసాగరం మండలం దేవరాయపల్లి బిట్-1 సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షలో భాగంగా సాంకేతిక సమస్యలను పరిష్కరించి సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేస్తోందన్నారు. ఎంపీడీఓ మధుసూదనరావు, జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కులరెడ్డి అంకిరెడ్డి, సర్పంచ్ ఎస్కే రమీజాబేగం, నాయకులు మిద్దె మస్తానయ్య, రమణారెడ్డి, చింతగుంట కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అసిస్టెంట్‌కలెక్టర్, ఆర్డీఓ





ఉదయగిరి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ రామాంజనేయులు



ఆత్మకూరు రూరల్: మహిమలూరులో ..